మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

శంకుస్థాపనచేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట, జనవరి 9: పట్టణంలోని ప్రభుత్వ బాలికల, బాలుర జూనియర్ కళాశాలలను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడారు. పరిసరాలు, గదులను పరిశీలించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రెండు కళాశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం బాలుర జూనియర్ కళాశాలలో ఆటల పోటీలు ప్రారంభించారు. విద్యార్థులు బాగా చదువుకొని ఈ ప్రాంతానికి మంచిపేరు తేవాలని సూచించారు. కష్టపడి, పట్టుదలతో చదువాలని, చదువు ద్వారా పేదరికాన్ని దూరం చేయాలన్నారు. కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ సైదులు, ప్రభువర్ధన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్, కౌన్సిలర్‌సో మ్లానాయక్,గౌ రిశంకర్ నాయకులు రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని అభినందించిన కలెక్టర్

బాలుడినిఅభి నందిస్తున్నకలె క్టర్‌ఉ దయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, జనవరి 9 : పుట్టిన 25 నెలలకే జాతీయ గీతాలాపన చేసి జాతీయస్థాయిలో రికార్డు సాధించడమే కాకుండా, వివిధ కోణాల్లో అద్భుతమైన జ్ఞానాన్ని కలిగి అనేక పథకాలను సాధించిన బుడతడి చేష్టలను మెచ్చిన కలెక్టర్ ఉదయ్‌కుమార్ మంగళవారం అభినందించారు. జిల్లాలోని పెంట్లవెల్లి మండలం కొండూరులో 2021 జూలై 22న జన్మించిన 25నెలల బసవోజు రామ్‌నరేశ్‌చారి పిన్న వయస్సులోనే జాతీయస్థాయిలో సరికొత్త రికార్డులు సృష్టించాడు. ఈమేరకు మంగళవారం కలెక్టరేట్‌లో తల్లిదండ్రులతో కలిసి వచ్చిన బాలుడి ప్రతిభను కలెక్టర్ ఉదయ్‌కుమార్ మెచ్చుకున్నారు. ఇటీవలే బాలుడు తెలుగు బుక్ ఆఫ్ అవార్డును అందుకోవడం విశేషం. బాలుడి తల్లితండ్రులు బసవోజు భవాని, బ్రహ్మచారి ప్రభుత్వ ఉపాధ్యాయులు కావడం, వారివురికి పుట్టిన బిడ్డ చిన్న వయస్సులోనే మేధాశక్తి కలిగి ఉండి ఎన్నో అవార్డులు సొంతం చేసుకోవడం పట్ల విద్యాభిమానులు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా చిన్నారి తండ్రి మాట్లాడుతూ దీంతో మల్టీ టాలెంటెడ్ సూపర్ టాలెంటెడ్ కిడ్ వన్ ఇన్ ఏ మిలియన్ అంశంలో భాగంగా ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ అవార్డు ప్రధానంచే సినట్లు తెలిపారు.

రవీంద్రభారతిలో కళాకారుల ప్రదర్శన

పెద్దకొత్తపల్లి, జనవరి 9 : హైదరాబాద్‌లోని రవీంద్రభారతి కళాభవన్‌లో సారపల్లి కొండలరావు ఫౌండేషన్ సౌజన్యంతో నిర్వహించిన కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి మండల జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఎక్సైజ్ , పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎదుట మండల కళాకారులు కళా ప్రదర్శన నిర్వహించారు. దీంతోపాటు వివిధ రకాల కళా ప్రదర్శన చేయడంపై మంత్రులు వారిని అభినందించి ప్రభుత్వ పరంగా చేయూత అందించి కళాకారులను ఆదుకుంటామని వారు భరోసా కల్పించారు. కార్యక్రమంలో గడ్డం బ్రదర్స్, యాదగిరి, లక్ష్మి తదితరులు ఉన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న మల్లు లక్ష్మి

నాగర్‌కర్నూల్, జనవరి 9 : దేశంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో సహకార సంఘం సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. దేశ రాజకీయాల్లో మహిళల పాత్ర పెంచడానికి రూపొందించిన మహిళా రిజర్వేషన్ బిల్లు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు కల్పించడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమన్నారుసమావేశంలో ఐద్వా జిల్లాఅ ధ్యక్షురాలు నిర్మల, ప్రధాన కార్యదర్శి గీత, వెంకటమ్మ పాల్గొన్నారు.

మహిళలు హక్కుల సాధనకు కలిసిరావాలి :

అచ్చంపేట, జనవరి 9: మహిళలు తమ హక్కుల సాధనకు కలిసిరావాలని రాష్ట్ర మహిళా నాయకురాలు స్వాతిరెడ్డి అన్నారు. మంగళవారం అచ్చంపేట, బల్మూర్ మండలం తోడేళ్లగడ్డలో రెండ్రోజుల పాటు మహిళా సాధన సదస్సులు నిర్వహించారు. సమావేశంలో సంఘం మహిళలు సత్యమ్మ, భారతి, హైమావతి పాల్గొన్నారు.

మల్లన్న భక్తుల సేవకే ట్రస్ట్‌బోర్డ్

శ్రీశైలం, జనవరి 9: శ్రీశైలం క్షేత్రానికి వచ్చే మల్లన్న భక్తుల సేవకు ధర్మకర్తల మండలి పెద్దపీట వేస్తూ కీలక అభివృద్ధి పనులకు ఆమోదం తెలుపుతున్నట్లు చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి తెలిపారు. మంగళవారం చైర్మన్ అధ్యక్షతన ఈవో పెద్దిరాజు సమక్షంలో జరిగిన ట్రస్ట్‌బోర్డ్ సమావేశంలో దేవస్థానం అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు. క్షేత్ర పరిధిలో చేపట్టవలసిన అభివృద్ధి పనుల్లో ప్రధానంగా 59 అంశాలను చర్చించారు. 57అంశాలకు ఆమోదం తెలిపారన్నారు. నూతన నమూనా భవనం, రోడ్ల విస్తరణ, ల్యాండ్ స్కేపింగ్, కళామందిరం, సప్తగోకులం, విద్యుదీపాలంకరణ, నిర్వహణ, అధునాతన ప్రసార వ్యవస్థ సామగ్రి, ఏఈడీ లైటు, సీసీ కెమెరాల కొనుగోలు నిర్వహణ, రుద్ర పార్కు, ఫెన్సింగ్, శ్రీశైల మార్గాన్ని గుర్తించేలా కల్వకుర్తి, అచ్చంపేట ప్రాంతాల్లో ఆర్‌సీసీ ముఖద్వారాల నిర్మాణం, ఏటీఎంలు, అన్నప్రసాద వితరణ కేంద్రాల్లో సౌకర్యాలు వంటి అభివృద్ధిపను లకుచే పట్టనున్నట్లుతె లిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★ప్రముఖ MK హాస్పిటల్, న్యూటౌన్, మహబూబ్‌నగర్ నందు రిసెప్షన్ నిస్ట్, ఫార్మసిస్ట్, హౌస్ కీపింగ్, నర్సింగ్ స్టాఫ్, మరియు సూపర్‌వైజర్ కావలెను. Cell: 8328035779, 9311080108
NT-MBNR

EMI PLOTS
★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.
NT-314492

PLOT FOR SALE
★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

తెలంగాణ సంస్కృతికి ప్రతీక ముగ్గులు

- కల్వకుర్తి డీఎస్పీ పార్థసారథి

కల్వకుర్తి రూరల్, జనవరి 9 : తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా రంగవల్లులు నిలుస్తాయని డీఎస్పీ పార్థసారథి అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మీయాడ్స్, లయన్స్ క్లబ్, మున్సిపాలిటీల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమం విజయవంతమైంది. ఈ పోటీల్లో 62 మంది మహిళలు పాల్గొనగా వారిలో అందంగా ఉన్న రంగవల్లులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అతిథులు మాట్లాడుతూ కనుమరుగవుతున్న కళలను ఇలాంటి కార్యక్రమాల ద్వారా జీవం పోసినట్లయిందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి, లయన్స్‌జాతీయసభ్యుడు రమేశ్‌బాబు, రమేశ్, శ్రీధర్, యశోదబాయి, ఉన్నారు.

అచ్చంపేటలో

అచ్చంపేటటౌన్, జనవరి 9: అచ్చంపేటలోని భక్త మార్కండేయ శివాలయం ఆవరణలో పద్మశాలి మహిళా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. 35 మంది పద్మశాలి మహిళలు పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు. న్యాయనిర్ణేతలుగా ప్రభుత్వ ఉపాధ్యాయురాలు వజ్రమ్మ, అనురాధ, శోభ వ్యవహరించారు. మహిళా సంఘం అధ్యక్షురాలు కర్నాటి నిర్మల మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా 15 ఏండ్లుగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు గుజ్జరి కీర్తి, కుకుడాల లావణ్య, వనం కవిత గెలుపొందారు. అనంతరం వీరికి బహుమతులు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో చిలువేరు శ్రావణి, వనం సరిత, గుర్రం హైమావతి, గంజి నిర్మల, కుకుడాల నారాయణమ్మ, క్యామ తిరుపతమ్మ, వనం గీత, దాసు బాలకిష్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో ముగ్గులు వేస్తున్న మహిళ

సింగవట్నం హైస్కూల్‌లో ముగ్గులు వేసిన విద్యార్థినులు

కల్వకుర్తిలో మొదటివిజేతకు బహుమతిని అందిస్తున్న డీఎస్పీ పార్థసారథి

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్, జనవరి 9 : మండలంలోని సింగవట్నం జెడ్పీ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ప్రపంచ ఆర్యవైశ్య మహిళా విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. సంక్రాంతి పండుగను విశిష్టతను తెలిపేలా వివిధ రకాల ముగ్గులను విద్యార్థినులు వేశారు. అనంతరం విజేతలకు బహుమతులను నిర్వాహకులు ప్రదానం చేశారు.

సఫాయి కార్మికుల కుటుంబాల అభివృద్ధికి కృషిచేయాలి

సమావేశంలో మాట్లాడుతున్నస ఫాయికర్మచారి జాతీయ కమిషన్ సభ్యుడు డాక్టర్ పీ.పీ వావా

- సఫాయి కర్మచారి జాతీయ కమిషన్ సభ్యుడు డాక్టర్ పీ.పీ.వావా

నాగర్‌కర్నూల్, జనవరి 9 : నాగర్‌కర్నూల్ జిల్లాలో సఫాయి కర్మచారీలకు అమలు చేస్తున్న కార్యక్రమాలపై సఫాయి కర్మచారి జాతీయ కమిషన్ సభ్యుడు డాక్టర్ పీపీ వావా సంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్‌రాం భవనంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్‌తో కలిసి అధికారులు, సఫాయి కర్మచారీలు, ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజం ఆరోగ్యంగా ఉండాలని, కష్టపడే సఫాయి కర్మచారీలకు ప్రభుత్వ పథకాల ద్వారా ఆర్థిక సాయం, బ్యాంక్ రుణాలు అందించాలని ఆదేశించారు. ప్రతి మూడు నెలలకోసారి వైద్య శిబిరాన్ని నిర్వహించాలని సూచించారు. పరిసరాలను శుభ్రపరిచే కార్మికులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. వారికి అందించే జీతాలు తక్కువగా ఉన్నాయని, వేతనం పెంచడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికీ కనీస వేతనాలు దక్కేలా చట్టాలను కచ్చితంగా అమలు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలను సఫాయి కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేంద్ర సంక్షేమ పథకాలు అందుతున్నాయా..? లేదా అని కార్మికులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రం ఎలాంటి సెక్యూరిటీ లేకుండా బ్యాంకుల్లో నేరుగా రూ.15 నుంచి రూ.40 లక్షల వరకు రుణ సదుపాయం అందిస్తున్నట్లు తెలిపారు. కార్మికులకు తప్పనిసరిగా మూడు జతల యూనిఫామ్స్ ఇవ్వాలని, ప్రతి మూడు నెలలకోసారి వైద్య పరీక్షలు జరపాలని సూచించారు. అవసరమైన నూనె, సబ్బులు, బ్లౌజులు, సకాలంలో ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. కార్మికుల కోసం ప్రత్యేకంగా ఐడెంటీ కార్డులను రూపొందించి అందులో పీఎఫ్, జీతం, బ్లడ్‌గ్రూప్ తదితర పూర్తి కార్మికుల సమగ్ర సమాచారం ఉండేలా చూడాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. కార్మికుల పిల్లల చదువుల కోసం అన్ని రకాల పాఠశాలల్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించబడిందని సూచించారు. అంతకుముందు అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్ మాట్లాడుతూ సఫాయి కార్మికుల సంక్షేమానికి అన్ని శాఖల అధికారులు కృషి చేస్తున్నట్లు, వారికి కావాల్సిన మౌలిక వసతులను కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు. సమావేశంలో జిల్లా షెడ్యూల్ల్ కులాల అభివృద్ధి అధికారి రాంలాల్, డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్, ఎల్డీవో కౌన్సిల్ కిషోర్‌పాండే, ఏసీ రాజశేఖర్‌రావు, బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీధర్‌జీ, అదనపు డీఆర్‌డీఏ రాజేశ్వరి, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు, సఫాయి కార్మికులు పాల్గొన్నారు.

ఇంటింటికీ అక్షింతలు

వంగూరు, జనవరి 9 : ఈ నెల 22న అ యోధ్యలో ప్రారంభించనున్న రాములోరి నూతన ఆలయం సందర్భంగా అక్కడి నుంచి వచ్చిన శ్రీరాముడి అక్షింతలను మండలంలో ని వివిధ గ్రామాల్లో ఇంటింటికీ ఎంతో భక్తిశ్రద్ధలతో రామభక్తులు పంపిణీ చేశారు. మండలంలోని నిజాంబాద్ గ్రామంలో మంగళవారం భాస్కర్ అక్షింతలను మహిళలు బోనాలు తీసుకుని గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలో పంపిణీ చేశారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, జనవరి 9 : మండలంలోని పెద్దకారుపాముల, చిన్నకారుపాముల, పెద్దకొత్తపల్లి గ్రామాల్లో అయోధ్య నుంచి అక్షింతలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యుడు లక్ష్మీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికి శ్రీరాముడి చిత్రపటం, అక్షింతలు అందిస్తున్నామని తెలిపారు.

ఘనంగా పుష్పయాగం

కొల్లాపూర్, జనవరి 9: ధనురాస్మ ఉత్సవా ల్లో భాగంగా సోమవారం రాత్రి పట్టణంలోని కోదండరామస్వామి ఆలయంలో స్వామివారికి ఆలయ అర్చకుడు రాఘవేంద్ర శర్మ వివిధ రకాల పూలతో పుష్పయాగం నిర్వహించారు. యాగానికి పుష్పాలను సమకూర్చిన దాత భాస్కర్‌ను ఆలయ కమిటీ సభ్యులు,సింగిల్‌విండో చైర్మన్ కృష్ణయ్య సన్మానించారు.

వెంకన్న సన్నిధిలో జీయర్ స్వామి పూజలు

బిజినేపల్లి, జనవరి 9 : మండలంలోని వట్టెం, బిజినేపల్లి గ్రామాల్లో గల వెంకన్న ఆలయంలో వేంకటేశ్వరస్వామిని దేవానాథ్ జీయర్‌స్వామి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వికాస్ తరంగిణి ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ రాజశేఖర్, చంద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

20న నవోదయ ప్రవేశ పరీక్ష

బిజినేపల్లి, జనవరి 9 : మండలంలోని వట్టెం జవహర్ నవోదయ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశ పరీక్ష కోసం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపాల్ భాస్కర్‌కుమార్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. మొత్తం 80సీట్లకు గానూ ఈనెల 20వ తేదీన పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లావ్యాప్తంగా 6,602 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 26 సెంటర్లలో ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి 26 కేంద్రాలకు అబ్జర్వర్లు, 26 మంది కేంద్ర పరిశీలకులు, రూట్ అధికారులకు ఈనెల 18వ తేదీన బిజినేపల్లి మండలం కేంద్రంలోని ఆర్‌ఆర్ ఫంక్షన్‌హాల్‌లో శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కల్వకుర్తి, జనవరి 9 : తెలంగాణ గురుకుల విద్యాలయ సంస్థ నిర్వహిస్తున్న 38 సీవోఈ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జయప్రకాశ్‌నగర్ ఎస్సీ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ దానం చెప్పారు. మంగళవారం వారు మాట్లాడుతూ గురుకుల వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఈనెల 15లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. సీవోఈలో సీటు పొందిన విద్యార్థులకు రెండేండ్లు ఇంగ్లిష్ మాధ్యమంలో ఇంటర్ విద్యతో పాటు ఐఐటీ, ఎంసెట్, నీట్‌లకు శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. 2023-24 విద్యా సంవత్సరం లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తులు చేసుకునేందుకు అర్హులని ప్రిన్సిపాల్ తెలిపారు.

పాలబిల్లులను చెల్లించాలి

కల్వకుర్తి రూరల్, జనవరి 9 : పాల ఉత్పత్తిదారులకు పాల బిల్లులను సకాలంలో చెల్లించి వారి ఆర్థికాభివృద్ధికి సహకరించాలని ఊర్కొండపేట పాడి రైతులు కో రారు. మంగళవారం పాలశీతలీకరణ కేంద్రం కార్యాలయం వద్ద వారు ఆందోళన నిర్వహించారు. తమకు రావాల్సిన పాలబిల్లులు రాలేదని వారు వాపోయారు.

వేతనాలను చెల్లించాలి

వెల్దండ, జనవరి 9 : కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో పని చేసే ఒప్పంద, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో పాటు సీఆర్పీలు, ఎంఐఎస్ లకు వేతనాలు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సర్వశిక్ష అభియాన్ సంఘం మండల ఉపాధ్యక్షుడు ఆంజనేయులు,ప్రచార కార్యదర్శి బాలయ్య మంగళవారం ప్రకటనలో తెలిపారు.

ఆల కుటుంబాన్ని మున్సిపల్ చైర్మన్ పరామర్శ

కల్వకుర్తి, జనవరి 9 : దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కుటుంబాన్ని మంగళవారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం పరామర్శించారు. ఆల సోదరుడు శశివర్ధన్‌రెడ్డి అకాల మరణం పొందడంతో మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం సంతాపం వ్యక్తం చేశారు. శశివర్ధన్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఆలకుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చిన ఎమ్మెల్సీ కవితను చైర్మన్ మర్యాద పూర్వకంగా కలిశారు.

గంజాయి పట్టివేత

నాగర్‌కర్నూల్ టౌన్, జనవరి 9 : జిల్లా కేంద్రంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా గంజాయి పట్టుబడిన ఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకున్నది. ఎస్సై మహేందర్ కథనం ప్రకారం.. నాగర్‌కర్నూల్ బస్టాండ్‌లో ఉత్తరప్రదేశ్‌కు చెందిన అనూజ్ కుమార్‌తో గంజాయి ప్యాకెట్లు ఉండడాన్ని గుర్తించి అదుపులోకి తీసుకొని విచారించగా, ఉత్తరప్రదేశ్‌కు చెందిన మరో వ్యక్తి సంజయ్‌వర్మతో కలిసి రెండేండ్లుగా అచ్చంపేటలో ఉంటూ ఐస్‌క్రీం వ్యాపారం చేస్తున్నట్లు తెలిపారన్నారు. గంజాయి తాగే అలవాటు ఉండగా, జడ్చర్లలో చికెన్ వ్యాపారం చేస్తున్న మహ్మద్ హాజీ అనే వ్యక్తి నుంచి గంజాయి కొనగోలు చేస్తున్నట్లు తెలిపారు. మహ్మద్‌హాజీని అదుపులోకి తీసుకొని విచారించగా, హైదరాబాద్ నుంచి గంజాయి కొనుగోలు చేసి ఇతరులకు అమ్ముతానని ఒప్పుకున్నట్లు పేర్కొన్నారు. వారి వద్ద నుంచి 50గ్రాముల గంజాయి, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

తిమ్మాజిపేట, జనవరి 9 : మండలంలోని ఆర్‌సీతండా వద్ద ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై భాస్కర్‌రెడ్డి తెలిపారు. తండా సమీపంలో మంగళవారం మధ్యాహ్నం స్థానిక పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టుకున్నట్లు తెలిపారు. మిడ్జిల్ మండలం కొత్తపల్లికి చెందిన ట్రాక్టర్‌గా గుర్తించి స్టేషన్‌కు తరలించి కేసునమోదు చేసినట్లు పేర్కొన్నారు.

మహిళలు హక్కుల సాధనకు కలిసిరావాలి

అచ్చంపేట, జనవరి 9: గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు తమ హక్కుల సాధనకు కలిసిరావాలని రాష్ట్ర మహిళా నాయకురాలు స్వాతిరెడ్డి అన్నారు. మంగళవారం అచ్చంపేట, బల్మూర్ మండలం తోడేళ్లగడ్డలో రెండ్రోజుల పాటు మహిళా సాధన సదస్సులు నిర్వహించారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళల హక్కులు, రక్షణ, సాధికారత అంశాలపై సదస్సులు నిర్వహించి చైతన్యం చేస్తున్నట్లు వివరించారు. చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

14నుంచి క్రీడాపోటీలు

బల్మూరు, జనవరి 9: మండలంలోని గోదల్‌లో ఈనెల 14నుంచి వివిధ క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వాహకులు మంగళవారం తెలిపారు. 14న కబడ్డీ, వాలీబాల్, 15న ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు 14వ తేదీలోపు ఫీజు రూ.వెయ్యి చెల్లించి పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు.

చెక్కు అందజేత

కల్వకుర్తి రూరల్, జనవరి 9 : మండలంలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన తోటపల్లి యాదమ్మకు ప్రభుత్వం ద్వారా మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కును మంగళవారం గ్రామ నాయకులు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ రాములుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రవిగౌడ్ ఉన్నారు.

ఎక్సైజ్ దాడులు

అచ్చంపేటరూరల్, జనవరి 9: మండలంలోని రంగాపూర్‌లో నాటుసారా విక్రయించే వారి ఇండ్లలో గుడుంబా స్థావరాలపై మంగళవారం ఉదయం దాడులు నిర్వహించినట్లు అచ్చంపేట ఎక్సైజ్ సీఐ కృష్ణయ్య ప్రకటనలో తెలిపారు. 15లీటర్ల నాటుసారా, 30 కిలోల నల్లబెల్లం సీజ్ చేసి, 750 లీటర్ల బెల్లంఊటను ధ్వంసం చేశామన్నారు. సైదమ్మ, శాంతి, నిరంజన్‌పై కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో సీఐ కృష్ణయ్య, ఏఈఎస్ సుధాకర్, డీటీఎఫ్ పరమేశ్, ఎక్సైజ్ ఎస్సైలు బాలరాజు, సతీశ్‌కుమార్, అరుణ పాల్గొన్నారు.

నేడే చివరి రోజు

కోడేరు, జనవరి 9 : ట్రాఫిక్ చలానాలపై ప్రభుత్వం విధించిన రాయితీ గడువు బుధవారంతో ముగుస్తుందని ఎస్సై శేఖర్‌రెడ్డి మంగళవారం ప్రకటనలో తెలిపారు. బైక్‌లపై 80 శాతం, భారీ వాహనాలతోపాటు ఫోర్ వీలర్లకు 60శాతం ఉన్నా రాయితీ గడువు ముగిశాక అందుబాటులో ఉండదని వాహనదారులు గుర్తించాలని సూచించారు. చివరి రోజు రాయితీని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అందుబాటులో పెసర విత్తనాలు

బిజినేపల్లి, జనవరి 9 : మండలంలోని పాలెం కృషి విజ్ఞాన కేంద్రంలో పెసర విత్తనాలు అందుబాటులో ఉన్నాయని కేంద్రం కోఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. డబ్ల్యూజీజీ-42 పెసర రకం విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కేజీరూ.140 చొప్పున ఇవ్వడం జరుగుతుందని, కావాల్సిన రైతులు కేవీకేలో సంప్రదించాలని కోరారు.

నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా గౌరవఅధ్యక్షుడి ఎన్నిక

అచ్చంపేట, జనవరి 9: నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడిగా గోలి శ్రీనివాసులును ఎన్నుకున్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో పదరకు చెందిన గోలిశ్రీనివాసులును ఎన్నికున్నారు. దీంతో పలువురు కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం అభివృద్ధికి సహకారం అందిస్తానని తెలిపారు.

శ్రీశైలయాత్ర గ్రంథం ఆవిష్కరణ

శ్రీశైలానికి నడకదారిలో వచ్చే భక్తులకు మార్గదర్శకంగా ఉండేలా ఏపీ మెడిసినల్ అండ్ అరోమ్యాటిక్ ప్లాంట్ బోర్డ్ సీఈవో కొమ్మంటి అశోక్ కుమార్ రచించిన శ్రీశైల యాత్ర గ్రంథాన్ని ఛైర్మెన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి, ఈవో పెద్దిరాజులు ఆవిష్కరించారు.

విద్యార్థులు ఆలోచన విధానాన్ని అలవర్చుకోవాలి

- ఓయూ రిటైర్డ్ ప్రొఫెసర్ పురుషోత్తం

కొల్లాపూర్, జనవరి 9 : విద్యార్థులు పర్యావరణంపై పరిశోధనాత్మకమైన ఆలోచన విధానాన్ని అలవర్చుకోవాలని ఓయూ రిటైర్డ్ ప్రొఫెసర్ ప్రముఖ పర్యావరణవేత్త పురుషోత్తంరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని పాలమూరు యూనివర్సిటీ పీజీ సెంటర్‌లో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్, సోషల్ వర్క్ విభాగం సంయుక్తంగా 'వాతావరణ మార్పులు మన బాధ్యత 'అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మార్కోపోలోనియస్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మంచి సమాజం నిర్మాణానికి ఉపయోగపడుతాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కన్వీనర్లు దేవరాజు పాల్గొన్నారు.

ప్రైవేటు దవాఖానల్లో నిబంధనలు పాటించాలి

కొల్లాపూర్, జనవరి 9 : జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు జిల్లా ఉపవైద్యాధికారి వెంకటదాస్ మంగళవారం కొల్లాపూర్ పట్టణంలో పలు ప్రైవేట్ దవాఖానల్లో తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని తెలుగువీధిలో మమత దవాఖాన , శ్రీదత్త డెంటల్ దవాఖాన, సంతోష్ డయాగ్నోస్టిక్ సెంటర్, మా డయాగ్నోస్టిక్‌ల్లో రోగులకు సదుపాయాలు, పరికరాలు, అనుమతి పత్రాలను పరిశీలించారు. రోగులకు వైద్య పరీక్షలకు వసూలు చేసే రుసుం పట్టికను ప్రదర్శించాలని దవాఖానల నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలు తప్పక పాటించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. తనిఖీలో హెల్త్ ఎడ్యుకేట్ నర్సింహ, సబ్ యూనిట్‌ఆఫీసర్ రామ్మోహన్, ప్రభాకర్ పాల్గొన్నారు.

సమన్వయం కోసమే వనభోజనాలు

- ఆర్టీసీ డిప్యూటీ ఆర్‌ఎం శ్యామల

కొల్లాపూర్, జనవరి 9 : అధికారులు, ఉద్యోగస్తుల మధ్య సమన్వయం కోసమే వనభోజనాల కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏ ర్పాటు చేసినట్లు మహబూబ్‌నగర్ జిల్లా ఆ ర్టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ శ్యామల వెల్లడించారు. మంగళవారం పట్టణంలోని ఆర్టీసీ డిపోలో డీఎం ఉమాశంకర్ అధ్వర్యంలో వన భోజనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగస్తులకు ఆటలు పోటీలు, మహిళలకు ముగ్గులపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఆర్టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ శ్యామల మా ట్లాడుతూ అధికారులు, ఉద్యోగస్తులు అంకితభావంతో పనిచేస్తూ డిపోను అభివృద్ధి బా టలో పయనించేలా కృషి చేయాలని సూచించారు. ఆమెను మహిళా ఉద్యోగులు సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన వనభోజన కార్యక్రమంలో సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో ఏఎంఎఫ్ రంజిత్‌కుమార్, ఆఫీస్ సూపరింటెండెంట్ నజీర్, టీఐ 2 గోవర్ధన్, టీఐ 3 వెంకటేశ్వర్లు, వెంకటయ్య, వెల్ఫేర్ కమిటీ సభ్యులు ప్రవీణ్, రామయ్యయాదవ్, ఆయూబ్, నదీమ్, టీఎస్‌రెడ్డి, వెంకటయ్య, గౌస్ ఉన్నారు.

కొల్లాపూర్ ఆర్టీసీ డిపోలోవన భోజనాలు చేస్తున్న డిపో ఉద్యోగులు